**సూర్యుని కాంతి చూడని స్త్రీలను సౌందర్యవతులని ప్రశంసించారొకప్పుడు.**
**సూర్యునికాంతిలాంటి జీవిత వికాసం చూడలేని స్త్రీలు యిప్పటికీ వుంటే....వాళ్ళనేమనాలి?**

నన్ను బాగా ఆకర్షించినవి పద్మావతి ముఖ వర్చస్సు, ఆమె కళ్ళు. తెల్లటి ఆమె శరీర కాంతికి ఆ కళ్ళే నిండుదనాన్నిచ్చాయి. వాటిని చూసే ఆమెకు దగ్గర కావాలని ఆరాటం కలిగింది నాకు.

సెలయేటి చిరునవ్వులపై ప్రతిఫలించే కాంతి బిందువులలాగా కదిలే చూపులు, నీటి తెరల్లో తడిసిన నందివర్ధనం లాంటి స్వచ్ఛత, మల్లెలు మాల కట్టినట్లున్న పలువరుస, తమ స్థానాన్ని స్థిరంగా తేల్చుకోలేని ముంగురులు. ప్రాపంచికంగా మారుతున్న ప్రపంచంలో కవితకి పునరుజ్జీవనం యిచ్చే రూపం.

పద్మావతి తక్కువ మాట్లాడుతుంది. తన పనేదో తను చూసుకుంటుంది. తనకై తను కల్పించుకుని యెవరితోనూ చనువు యేర్పరచుకోదు. అందుకే ఆమెకి స్నేహాలు తక్కువ తనకై తను స్నేహాలు తగ్గించుకుంటోందా అని కూడా నాకు అనిపిస్తుంది.

పద్మావతిని మొదటిసారిగా పరీక్షహాల్లో చూశాను. అవి బి.ఏ ఫస్టియర్ పరీక్షలు, ప్రయివేట్ విద్యార్థులకోసం. పద్మావతి నా ముందు బెంచీలోనే కూర్చుని పరీక్ష రాసింది. పరీక్షకాగానే నేనే పరిచయం చేసుకుంటూ "ఎలా రాశావు?" అని అడిగాను. "బాగానే రాశాను. మీరు?" అంది. "పాస్ మార్కులకి అనుమానం లేదు" అన్నాను


అప్పుడు మొదలయింది మా స్నేహం. క్రమంగా పద్మావతికి సన్నిహితురాలి నయాను.

ఒకసారి మా సూర్యం అన్నయ్యతో చెప్పాను పద్మావతిగురించి. "చాలా బాగుంటుంది. ఆ కళ్ళు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి" అన్నాను.

మా సూర్యారావు అన్నయ్య బి. ఏ. పూర్తిచేసి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు ఎక్కడా దొరకటం లేదు. మా ఫామిలీ డాక్టరు విశ్వనాథరావుగారు ఒకరోజున సూర్యారావు అన్నయ్యతో "ఒక మెడికల్ కంపెనీలో నాకు తెలిసినవాళ్ళు వున్నారు. నేను చెబితే నీకు మెడికల్ రిప్రజెంటేటివ్ ఉద్యోగం ఇస్తారు చేస్తావా?" అని అడిగారు. "చేస్తాను" అన్నాడు అన్నయ్య. విశ్వనాథరావుగారు ఊళ్ళో పరపతి. హోదా వున్నవారు. ఆయన చెబితే తప్పకుండా ఉద్యోగం వస్తుందనే నమ్మకంతో వున్నాడు అన్నయ్య.

మా అన్నయ్య చిత్రకారుడు ఎప్పుడూ కుంచె పట్టుకుని ప్రకృతి దృశ్యాలు గీస్తూ వుంటాడు. అదే వాడికి తృప్తి. "పెళ్ళి చేసుకోరాదుటయ్యా" అని చనువుగా సలహా యిస్తుంటారు విశ్వనాథరావుగారు. "ఉద్యోగం వచ్చేదాకా పెళ్ళి చేసుకోదలచుకోలేదండీ" అంటాడు మా అన్నయ్య.

నిజానికి వాడికి మెడికల్ రిప్రజెంటెటివ్ ఉద్యోగం యిష్టంలేదు. టూరులూ, కేంపులూ లేకుండా హాయిగా ఇంటి పట్టున కూర్చుని తీరిక వేళల్లో బొమ్మలు గీసుకోవాలని మా అన్నయ ఉద్దేశం. అయినా ఏదో ఉద్యోగం అంటూ వుండాలని వచ్చే అవకాశం పోగొట్టుకోకూడదనీ అనుకుని




రికమెండ్ చెయ్యమని విశ్వనాథరావుగారికి చెప్పాడు.

నేను పద్మావతి గురించి మా అన్నయ్యకి చెప్పినప్పుడు "అతివ మెచ్చింది అందం" అన్నారు, నువ్వు మెచ్చుకున్నావంటే నిజంగా ఆ అమ్మాయి చాలా బాగుండి ఉండాలి" అన్నాడు కాని నేను చెప్పినంత అందంగా పద్మావతి ఉంటుందని అన్నయ్యకి నమ్మకం కలిగినట్టులేదు. నమ్మకం కలిగించడం నాకు పెద్ద సమస్య కాదు.

నేను మర్నాడు పరీక్షకి వెళ్ళినప్పుడు 'నీ ఫొటో ఒకటి ఇస్తావా?' అని అడిగాను పద్మావతిని.

"దేనికి?"

"మా అన్నయ్య చూస్తాడుట"

"మీ అన్నయ్య ఎందుకు చూడాలి?"

నేను క్షణం ఆలోచించి "నువ్వు బాగుంటావని చెప్పాను. నీ బొమ్మ వేస్తానని అన్నాడు" అన్నాను

సౌందర్యం మా ఆడవాళ్ళ బలహీనత. అందాన్ని పొగిడితే కరిగిపోని ఆడమనసు వుండదు.

"నా దగ్గర ఫొటో లేదు" అంది పద్మావతి.

నాకు ఒక్క క్షణం నిరాశ కలిగినా అంతలోకే ఆలోచన వచ్చి "నీ హాల్ టిక్కెట్ మీద నీ ఫొటో వుందిగా" అన్నాను.

"అయితే?"

"నీ హాల్ టిక్కెట్ నాకు యివ్వు. రేపు పరీక్షకి వచ్చేటప్పుడు తీసుకువస్తాను" అన్నాను.

"రేపు తీసుకురాకపోతే ఇబ్బంది అవుతుంది. ప్రతిరోజూ పరీక్ష హాల్లో హాల్ టికెట్ చెక్‌చేసి ఇనీషియల్ చేస్తున్నారు" అంది.

"తప్పకుండా తీసుకువస్తాను" అని ఫొటో తీసుకున్నాను.

ఫొటో చూపిస్తే మా అన్నయ్య ముగ్ధుడయిపోయాడు. "ఈ అమ్మాయి నొకసారి చూడాలి" అన్నాడు.


"దేనికి?" అన్నాను.

"బొమ్మవేసుకోవాలి" అన్నాడు నవ్వి.

నేను పద్మావతికి చెప్పిన కారణమే అన్నయ్య కూడా చెప్పడం నాకు నవ్వు

# అసూర్యం పశ్య

కాశీనాథ & కాశీనాథ




తెప్పించింది.

"నిజంగా బొమ్మగీసుకోవడానికేనా? ప్రేమించడానికా?"

"నేను ఎప్పుడయినా ప్రేమించగా చూశావా?" అన్నాడు.

మా సూర్యారావు అన్నయ్యంటే నాకు యిష్టం. నాకు యిష్టమైన ప్రతీ విషయాన్నీ మా అన్నయ్యకి చెబుతూ వుంటాను. పద్మావతి నా కిష్టం కాబట్టే ఆమె గురించి మా అన్నయ్యకి చెప్పాను.

మర్నాడు పరీక్షకి వెడుతూ పద్మావతి హాల్ టికెట్ మర్చిపోయాను. కాలేజీగేటు దగ్గరకి వచ్చేస్తుంటే గుర్తుకు వచ్చింది. నాకు కంగారు పుట్టింది. ఇంటికి వెళ్ళి తెద్దామంటే టైం లేదు. "పాపం హాల్ టికెట్ లేదని పద్మావతిని పరీక్ష రాయనివ్వరేమో? "ఇవాళ మర్చిపోయాను. రేపు తప్పకుండా తెచ్చి చూపిస్తాను" అని పద్మావతి చెబితే వూరుకుంటారో, లేదో?"

మనస్సు పరిపరివిధాల ఆలోచిస్తోంది. ఈ పరిస్థితి అనవసరంగా నేనే తీసుకు వచ్చాను

నేను మథనపడుతోంటే దేవుడిలా కనిపించాడు అన్నయ్య. సైకిలు మీద రొప్పుతూ వస్తున్నాడు. నా దగ్గరకి వచ్చి సైకిలు దిగి "ఇదిగో ఆ అమ్మాయి హాల్ టికెట్" అంటూ జేబులోంచి తీసి యిచ్చాడు. జేబురుమాలుతో చెమట తుడుచుకుంటూ.

నాకు సంతోషంతోపాటు అన్నయ్య మీద జాలి వేసింది.

ఆ రోజు తెలుగు పరీక్ష. అయిపోయాక "ఇవాళ హాల్ టికెట్ ఎవరూ అడగలేదు" అంది పద్మావతి.

ఇంటి తిరిగి వస్తుంటే "పరీక్ష పేపరులో 'అసూర్యంపశ్య' అనే పదం ఇచ్చి దాని గురించి ఏదో అడిగారు ఆ పదానికి అర్థం ఏమిటి?" అంది.

నేను నవ్వి "నీ గురించి నీకే తెలియదా?" అన్నాను.

భృకుటి అందంగా ముడిచి "అంటే?" అంది.

"నువ్వే"

"సరిగ్గా చెప్పు."

"ఎండకి కమిలిపోకుండా స్వచ్ఛంగా తాజా పువ్వురేకులాగా ఉన్నావు. అసలెప్పుడయినా ఎండలో తిరిగావా అనిపించేటట్లు ఉన్నావు. నీ గురించిన పదమే అది."

పద్మావతి నవ్వి "ఆ పదానికి అర్థం చెప్పమంటుంటే?" అంది.

"సూర్యుడు చూడని అమ్మాయి 'అని అర్థం"

పద్మావతి నవ్వింది.

ఇంటికి వెళ్ళాక అన్నయ్య నిష్ఠూరం ఆడాడు "అంత కష్టపడి వచ్చాక 'పోనీ ఆ అమ్మాయిని ఒకసారి చూసిపో' అనలేదే నువ్వు?" అన్నాడు.

"నాకు తట్టనేలేదు. అయినా పరీక్షకి టైము అయిపోయిందిగా. అప్పుడు నువ్వు

అంబడిపూడి
సెక్సువిజ్ఞానప్రచురణలు

ప్రపంచంలోవున్న ఏకైక సెక్స్ లేబరేటురీ నిర్వహించిన డాక్టర్స్ మాస్టర్స్ జాన్సన్ సెక్సాలజిఎడిటర్ లెమన్‌క్లార్కు డాక్టర్ రాబర్ట్ చార్ట్‌హం పరిశోధనల ఆధారంగా దంపతులు ఆనందంగా తృప్తిగా జీవించడానికి వివాహ జీవితం విజయవంతమై ఆరోగ్యకర సంతానానికి ప్రతి స్త్రీ పురుషుని దృష్టిలోపెట్టుకొని రూపొందించబడిన పుస్తకాలు. తెలుగులో

1. గుప్తజ్ఞానం వెలరూ. 10/-
2. 1001 సిగ్గుపడేప్రశ్నలు వెలరూ. 10/-
3. సెక్స్ విజ్ఞానం వెల రూ. 10/-
4. గర్భమూ-గర్భనిరోధం 5/-
5. సెక్సులోపాలు-సర్దుబాట్లు 6/-
6. ఉద్రిక్తస్థానాలు-తృప్తికిమార్గాలు 6/-
7. కేళీ విలాసం 5/-

మిత్రులతో చెప్పుకోలేక డాక్టర్‌తో చెప్పడానికి సిగ్గుపడి లోలోన కుంగిపోతున్న యువతీయువకుల సందేహాలు సమాధానాలరూపంలో సెక్స్ విజ్ఞానం. నిరాశ. నిస్పృహ ఆత్మహత్యలు నివారించి సంతోషంగా జీవించగల మార్గాలు ప్రపంచమున్ని భాషల్లో అనువదింపబడిన పురాతన హిందూ సెక్స్ ప్రామాణిక గ్రంధం. మహర్షి

8. వాత్స్యాయన కామశాస్త్రం 5/-

భారతమాజీప్రధానన్యాయమూర్తి జిడి ఖోస్లా పుస్తకం ఇన్స్పిరేషన్‌తో వ్రాయబడింది స్త్రీ మానసిక పరిశోధకురాలు డాక్టర్ సైమన్‌డిబోవర్ ఆధారంగా హిందూ శాస్త్రాల ఆధారంగా

9. స్త్రీలనాకర్షించడమెలా 4/-
10. పురుషులనాకర్షిండమెలా 10/-
11. ఆడది కోరేదేమిటి 4/-

రూపాయలు ఎమ్.ఓ. ముందుగా మనిఆర్డరు ద్వారా పంపిన వారికి రిజిష్టర్డుపోస్టులో పంపబడును వి.పి.పి. పద్ధతిలేదు.
జలజప్రచురణలు విజయవాడ3

చూసినా ఒక్కక్షణం చూసేవాడివి "

"క్షణం చూసినా చాలు."

"క్షణం ఏం ఖర్మ ఆ అమ్మాయిని మన ఇంటికి పిలుస్తాను. కళ్ళారా చూద్దువు గాని" అన్నాను.

తర్వాత పరీక్ష రోజున "నువ్వు మా యింటి కోసారి రావాలి" అన్నాను పద్మావతితో.

"దేనికి ?"

"మా అన్నయ్య నిన్ను చూడాలిట."

"మీ అన్నయ్య నన్ను చూడటంకోసం నేను మీ యింటికి రావాలా ?"

"వస్తే ఏం ?"

"నా ఫొటో చూశావుగా ?"

"ఫొటో కాదు. నిన్ను స్వయంగా చూడాలిట."

"ఒక మొగాడు నన్ను చూడాలంటే నేను ఎలా వస్తాను ?"

"ఒక మొగాడు కాదు. మా అన్నయ్య" అన్నాను గర్వంగా.

కాసేపాగి "పోనీలే. నాకోసం మా యింటికి రా" అన్నాను.

మొత్తానికి ఆరోజు రాలేదు పద్మావతి. ఏదో పనుందని చెప్పి రెండురోజులలా చెప్పినతర్వాత మూడోరోజు వచ్చింది.

ఆ రోజు మా అన్నయ్య ఇంట్లో లేడు. రెండు రోజులు నేను చెప్పిన టైముకి ఇంట్లో వుండి, వేచివేచి విసుగుపుట్టి ఈ రోజు వుండకుండా వెళ్ళిపోయాడు.

వాడు తిరిగి వచ్చేటప్పటికి పద్మావతి వెళ్ళిపోయింది.

ఆ తర్వాత నేను పిలవకుండానే మా ఇంటికి చాలాసార్లు వచ్చింది పద్మావతి. అయితే విచిత్రం ఏమిటంటే ఒక్కసారి కూడా మా అన్నయ్య ఇంట్లో వుండటం జరగలేదు. ఏదో పనిమీదగాని, ఉద్యోగ ప్రయత్నం మీదగాని బయటకు వెళ్ళేవాడు.

పద్మావతి ఇంటికి నేను వెళ్ళటం ఒక్కసారి కూడా కుదరలేదు.

ఒక రోజు పట్టుపట్టి పద్మావతి వాళ్ళ ఇంటికి వెళ్ళాను. అది మా ఫామిలీ డాక్టరు గారి యిల్లే. విశ్వనాధరావు గారింటికి యిదివరకు చాలాసార్లు వెళ్ళాం. ఆయనయిల్లు, డిస్పెన్సరీ ఒకచోటే. కాని యిదివరకెప్పుడూ ఆ యింట్లో పద్మావతిని చూడలేము.

"ఆయన నాకు బాబాయి వరస. మాది మద్రాసు. పరీక్షలు రాయటానికి వచ్చాను" అంది పద్మావతి.

మా అన్నయ్యకి మెడికల్ రిప్రజెంటెటివ్‌గా ఉద్యోగం వచ్చింది. అందుచేత యెక్కువగా యింట్లో వుండటం లేదు.

ఉద్యోగం హోదాలో చాలాసార్లు డాక్టర్ విశ్వనాధరావుగారింటికి వెళ్ళాడు. కాని, పద్మావతి కనపడటం జరగలేదు.

ఇన్ని జరిగాక ఒక రోజు పద్మావతితో అన్నాను- "నువ్వు నిజంగా అసూర్యంపశ్యవే" అని.

"ఎందుకు ?"

"మా సూర్యం అన్నయ్య నిన్ను ఒక్కసారికూడా చూడలేకపోయాడు."

పద్మావతి నవ్వింది.

నేను పద్మావతికి పెట్టిన పేరు గురించి అన్నయ్యకి చెప్పాను. నవ్వాడు.

అప్పటినుంచీ పద్మావతి ప్రసక్తి వచ్చినప్పుడల్లా 'అసూర్యంపశ్య' అనేవాడు. పొద్దున కేంప్‌కి వెళ్ళినవాడు రాత్రికి తిరిగివచ్చి "మీ అసూర్యంపశ్య ఏమంటోంది ?" అనేవాడు.

ఒక రోజు మా అన్నయ్య కేంపు లేకుండా యింట్లోనే వున్నాడు. పద్మావతిని కలుసుకుని "ఈ రోజు నీ బొమ్మ వేస్తానన్నాడు మా అన్నయ్య" అని చెప్పాను. సరేనంది. మేకప్ అయి అరగంటలో వస్తానంది.

ఆ సంగతి చెప్పడానికి ఇంటికి బయలుదేరాను.

జరిగిన సంఘటనల వరసచూస్తే ఏం జరగాలి ? బహుశా మా అన్నయ్య యింట్లో వుండడు !

ఆలోచిస్తూనే యింటికి వచ్చాను

మా అన్నయ్య యింట్లోనే వున్నాడు. బొమ్మ వెయ్యడానికి అవసరమైన సామగ్రి అంతా సిద్ధం చేసుకున్నాడు.

అరగంట అయింది.

పద్మావతి రాలేదు.

గంట దాటింది. పద్మావతి ఇంకా రాలేదు.

ఇంకో అరగంట చూసి పద్మావతి ఇంటికి బయలుదేరాను. పద్మావతి ఇంట్లో లేదు. ఆమె గది ఖాళీగా వుంది.

"పద్మ ఏది ?" అన్నాను విశ్వనాధరావుగారితో.

"ఏదో ఉత్తరం వచ్చిందని సామాను సర్దుకుని వెళ్ళింది."

"ఎప్పుడొస్తుంది ?"

"ఏమీ చెప్పలేదు."

"ఉత్తరంలో విషయం ఏమన్నా చెప్పిందా ?"

"వాళ్ళమ్మకి బాగాలేదని చెప్పింది."

ఇంకేం అడగాలో తోచలేదు. ఒక్కక్షణం ఆగి "పద్మ అడ్రసు మీ దగ్గరుందా ?" అని అడిగాను.

"నీ దగ్గరలేదూ ?"

"లేదు."

"నా దగ్గరెక్కడో ఉండాలి. చూసి ఇస్తాను."

అంతకుమించి అడిగే చనువు నాకు లేదు.

ఆ తర్వాత నేను చాలాసార్లు వాళ్ళ యింటికి వెళ్ళాను. పద్మ రానూ లేదు. పద్మ సంగతులు తెలియనూ లేదు. పద్మ అడ్రసు తెలియనూలేదు. పద్మ నాకు ఉత్తరం రాయనూ లేదు.

పద్మతో నా సంబంధం పూర్తిగా తెగిపోయింది.

* * *

పద్మ నాకు కనబడకుండా వెళ్ళిపోయిన తర్వాత నాలుగు సంవత్సరాలు గడిచాయి. ఇంతకాలం అయినా నేను పద్మని మరిచిపోలేదు. ఒక్కసారి చూస్తే మరిచిపోలేని అందం, ఒక్కసారి పలకరిస్తే మరిచిపోలేని స్నేహం పద్మవి. ఎప్పుడయినా హఠాత్తుగా పద్మ కనిపిస్తుందని, ఎప్పుడయినా అనుకోకుండా ఆమె దగ్గర్నుంచి ఉత్తరం వస్తుందని ఆశతో వుండేదాన్ని. రానురాను ఆ ఆశ సన్నగిల్లింది. అదీకాక నా మనసులో ఆలోచనలు కలిగించే ఒకటి రెండు అర్థంకాని సంఘటనలు కూడా జరిగాయి.

మా అన్నయ్య స్నేహితుడు సురేంద్ర మద్రాసు వెళ్ళినప్పుడు పద్మావతిని చూశానన్నాడు. పలకరించాడుట. ఆమెతో ఒక యువకుడు వున్నాడుట. "మా బావ" అని పరిచయం చేసిందిట. ఎర్రగా, లావుగా ఫుల్‌సూటులో వున్నాడుట ఆ యువకుడు.

పద్మావతికి ఒక బావ వున్నాడని నాకు తెలియదు. పద్మావతి నాకెప్పుడూ చెప్పలేదు.

పద్మావతి తల్లికి ఎలా ఉందిట? అని అడిగాను. ఆ సంగతి అడగలేదన్నాడు.

నెల తర్వాత మా అన్నయ్యతో పని చేసే మరొక మెడికల్ రిప్రజెంటెటివ్ ప్రసాదు కూడా మద్రాసులో పద్మని చూశాడుట. నల్లగా, బక్కపలచగా వున్న యువకుడితో కనిపించిందట. "మా బావ" అని పరిచయం చేసిందట.

పద్మావతికి ఇద్దరు బావలు ఉన్నారా?

మద్రాసులో ఉన్న మా అక్క దగ్గర్నుంచి మరో ఉత్తరం వచ్చింది. నేను చెప్పాక పద్మావతి గురించి మా అక్కకి తెలుసు. ఒకసారి ఇక్కడికి వచ్చినప్పుడు పద్మావతిని చూసింది.

"పద్మావతిని చూశాను. అదోలాగా వుంది. కూడా నలభై ఏళ్ళ ఆయన ఒకాయన వున్నాడు. 'మా బావ' అని పరిచయం చేసింది. అక్క మొగుడుకాబోలు- ఎక్కువసేపు మాట్లాడటానికి వీలులేకపోయింది" అని రాసింది.

పద్మావతికి ఒక అక్క ఉన్నట్లుగా కూడా నాకు ఎప్పుడూ చెప్పలేదు. అసలు తనగురించి ఏం చెప్పిందిగనక? నేను ఏం అడిగాను గనక? నాకు పద్మ సాన్నిహిత్యం కావాలని ఉండేదిగాని ఆమెని గురించి తెలుసుకోవాలని ఉండేది కాదు. పద్మావతిని చూస్తూ ఉండాలని కోరిక. ఆమె మాట్లాడుతోంటే వినాలని తపన. పద్మావతి పక్కన నడిస్తే నాకు హాయిగా ఉండేది— అంతే

ఇంతమంది పద్మావతిని చూసినా, నేను చూడలేకపోయానే అని నాకు బాధగా అనిపించింది

* * *

కొన్నిరోజుల తర్వాత అనుకోకుండా పద్మావతి దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది.

ఆత్రంగా విప్పి చదివాను.

డియర్ సుశీలా —

నా దగ్గర్నుంచి ఈ ఉత్తరం వస్తుందని నువ్వు అనుకుని వుండవు. రాయాలని నేనుకూడా అనుకోలేదు. నా గురించి నీకు కొంత తెలిపి వుండకపోతే ఈ ఉత్తరం రాసేదాన్నికాను. పద్మావతి నీకు శాశ్వతంగా దూరంగానే వుండేది.

ముందు నీ గురించి కొన్ని అడగనీ. నీ బి.ఏ. అయిపోయి వుంటుంది. ఎం.ఏ.కి కడుతున్నావా? మీ అన్నయ్యగారి పెళ్ళి అయిపోయిందా? ఆయన భార్య ఎలా వుంటారు? నీకు పెళ్ళి అయిందా? బహుశా చేసుకుని వుండవు. ఎం. ఏ. అయేదాకా చేసుకోనన్నావుగదా.

నేను హఠాత్తుగా ఎందుకు వెళ్ళిపోయాను? ఎక్కడికి వెళ్ళాను? మా అమ్మకెలా వుంది? మద్రాసులో నా కూడా వున్నవాళ్ళు ఎవరు? అన్న ప్రశ్నలు నీలో ప్రశ్నలుగానే మిగిలిపోయి వుంటాయి.

"అసూర్యం పశ్య" అంటే ఏమిటి? అని నిన్ను అడిగినప్పుడు "నువ్వే అసూర్యం పశ్యవి. ఎండకి కమిలిపోకుండా స్వచ్ఛంగా తాజాగా వున్న సూర్యుడు చూడని స్త్రీవి" అన్నావు. తర్వాత మీ అన్నయ్య ఎంత ప్రయత్నించినా నన్ను చూడటం వీలు కానప్పుడు "మా అన్నయ్య సూర్యం చూడని పిల్ల అసూర్యం పశ్యవి నువ్వు" అని తమాషాగా అన్నావు కాని డియర్ సుశీలా.

నేను నిజంగా అసూర్యం పశ్యని!


అసూర్యంపశ్య అయిన తల్లికి పుట్టాను.

నా చుట్టూ అసూర్యం పశ్యలు చాలామంది వున్నారు. వాళ్ళు రాత్రంతా మేలుకుని వుంటారు. పగలు నిద్రపోతారు కాబట్టి సూర్యుడికి వాళ్ళు కనబడరు

బహుశా ఇప్పుడు నువ్వు నన్ను వెంటనే గుర్తుపట్టలేవు! నా ముఖంలో, శరీరంలో చాలా మార్పు వచ్చివుంటుంది. ఎండకన్నెరుగని పద్మావతి ఇప్పుడు వాడిపోయి వుంటుంది.

మీ అన్నయ్యగారు నా బొమ్మ వేస్తానని చెప్పినప్పుడు నేను ఎందుకు ఒప్పుకోలేదా అని ఇప్పుడు బాధపడుతున్నాను. ఒప్పుకునివుంటే, ఆయన అప్పుడు నా బొమ్మవేసి ఉంటే— ఆనాటి స్వచ్ఛమైన, నిర్మలమైన పద్మావతిని— సూర్యుడేకాక ఏ పరపురుషుడూ చూడని పద్మావతిని ఒక పురుషుడు నిర్మలమైన మనస్సుతో చూడగోరే పద్మావతిని— చూసుకోగలిగేవానిని.






డియర్ సుశీలా—

నేను పుట్టుకరీత్యా వేశ్యని. ఇప్పుడు వృత్తిరీత్యాకూడా వేశ్యనే. సురేంద్ర గారికి, ప్రసాద్‌గారికి మీ అక్కయ్య గారికి నేను పరిచయంచేసిన వ్యక్తులు నా 'బావ'లు.

నా గురించి నీకున్న మంచి అభిప్రాయం పోగొడుతున్నాననే బాధ వున్నా ఈ ఉత్తరం రాయక తప్పడంలేదు నాకు. నువ్వు నాకు ఆప్తురాలివి. నీ మనసులో వున్న సందేహాలకి సమాధానాలు కావాలంటే నేను నిస్సహాయురాలినని నీకు తెలియాలంటే నా కథ చెప్పాలి.

మా అమ్మ మంచి వంశంలోనే పుట్టింది. కాని వివాహంలోనే తప్పటడుగు వేసింది. కంటికి అందంగా కనపడిన మగ వాడిని ప్రేమించింది. గుడ్డిగా నమ్మింది.

ఇంట్లో చెప్పకుండా పెళ్ళి చేసుకుని అతనితో మద్రాసు వచ్చేసింది. అతను మోసం చేశాడు. నేను పుట్టగానే మా అమ్మమీద మోజుతీరి బాధ్యత గుర్తుకు వచ్చి మా నాన్న మా అమ్మని వదిలేసి వెళ్ళిపోయాడు. డబ్బు అంతా అయిపోయాక నన్నూ, తననీ పోషించుకోవడానికి వేరే మార్గంలేక వేశ్య అయింది. నేను మాత్రం అలా కాకూడదని నన్ను ఆ వాతావరణానికి దూరంగా వుంచి పెంచింది. చదువు చెప్పించింది నేను ఉద్యోగం చేసి అమ్మని పోషిద్దామనుకున్నాను.

విశ్వనాథరావు గారింట్లో నా చదువు మొదటి సంవత్సరంలో వుండగానే మా అమ్మ పక్కింటి వాళ్ళు రాసిన ఉత్తరం నాకు అందింది. నేను ఊహించని వార్త తెలిసింది. మా అమ్మకి కేన్సర్ వ్యాధి. వెంటనే సామాను సర్దుకుని నీకు కూడా చెప్పకుండా వెళ్ళిపోయాను. "ఈ వృత్తిలోవున్న వాళ్ళకి ఈ వ్యాధి రావడం వింతకాదు" అంది అమ్మ. కేన్సర్ వ్యాధికి డబ్బు ఎంత విపరీతంగా ఖర్చు అవుతుందో నాకు తెలుసు. సమర్థులయిన డాక్టర్లు ఇక్కడ వున్నారు. ఇక నేను చెయ్యవలసిందల్లా బాగా డబ్బు సంపాదించి మా అమ్మని సాధ్యమైనంత ఎక్కువకాలం బతికించుకోవడం అది నా ధర్మం, నా విధి. అందుకు నా ముందు వున్నది ఒక్కటే మార్గం— మా అమ్మ వృత్తిని నేను స్వీకరించడం

సంతోషంగా ఆ పని చేశాను. ఒక ధర్మానికి కట్టుబడి తల్లి ఋణం తీర్చుకుంటున్నానన్న తృప్తితోనే జీవితం సాగించాను.

రెండున్నర సంవత్సరాల పోరాటం తర్వాత ఓడిపోయాను.

మా అమ్మ మరణించింది.

ఆ తర్వాత నా జీవితం తెగిన గాలి పటంలాగా అనిపించింది. ఎందుకు బ్రతకాలో అర్థం కాలేదు. నిన్న ఎందుకు గడిచిందో, ఈ రోజు యెందుకు గడుస్తోందో, రేపు యెందుకు వస్తోందో తెలియని స్థితి. ఆ స్థితి నాలో తీవ్రమైన అసంతృప్తిని కలిగించింది. చాలా అస్థిమితంగా వున్న నేను నా జీవితాన్ని సమీక్షించుకుని ఒక సత్యం తెలుసుకోగలిగాను.

డియర్ సుశీలా, జీవితానికి ఒక ధ్యేయం వుండాలి. అదే మనుగడకి ఆలంబన. ధ్యేయం జీవితకాలాన్ని పొడిగిస్తుంది. లక్ష్యంలేని జీవితం నిస్సారం. బ్రతికి సాధించదలచుకున్నదేదో ప్రతి మనిషీ తేల్చుకోవాలి. ఏదీ లేకపోతే ఏదో ఒక ధ్యేయం, ఒక లక్ష్యం కల్పించుకోవాలి. ఒక ఆశయాన్ని- అది ఎంత చిన్నదైనా- సాధించుకోవడంలో తృప్తి ఉంటుంది. కేవలం జీవితాంతం వరకు బ్రతకడం మాత్రమే కాకుండా 'నేను నా జీవితంలో ఈ పని చేశాను' అని తృప్తిగా అనుకోగలిగిన మనిషికి బ్రతుకులో అర్థం కనిపిస్తుంది. మనసుకి నచ్చిన మంచి పని ఒక్కటి చాలు జీవిత సింహావలోకనంలో తృప్తిగా గాలి పీల్చడానికి.

నేను చదువుకునేటప్పుడు నాకు ఒక లక్ష్యం ఉంది— మా అమ్మలాగా వృత్తిలోకి దిగకూడదని. చదువుకుని ఉద్యోగం చేసి మా అమ్మని ఆ వృత్తిలోంచి తప్పించాలనీ. మా అమ్మకి కేన్సర్ రావటంతో ఆమెని బ్రతికించుకోవడం నా లక్ష్యం అయింది. మా అమ్మ మరణించాక నేను లక్ష్యంలేనిదాన్ని అయాను. లక్ష్యం లేకుండా బ్రతకలేననీ, అదే నాలోని అసంతృప్తికి కారణం అనీ తెలుసుకున్నాను.

నాకు ఊహ తెలిసినప్పటినుంచీ నా చుట్టూ వున్న చీకటి జీవితాలు నాలో అసంతృప్తిని రగిల్చాయి. ప్రభుత్వం శాసనం చేసినా, సంస్కర్తలు నడుం కట్టినా సమసిపోని సమస్యలం మేము. నా మనసుని కలచివేస్తూ వినిపించే ఈ ఆర్తనాదాలలో కొన్నిటినయినా శమింపజేయాలని. ఈ విషాదపు బతుకులలో కొన్నిటికయినా దారి చూపాలని. నేను సంపాదించే డబ్బుతో కొందరినయినా విముక్తులను చేసి మరో జీవనోపాధి కల్పించాలనీ అనిపించింది. పరిష్కారం లేని ఈ సమస్యకి కొంతయినా – ఒక వ్యక్తికి సాధ్యమయిన పరిధిలో – పరిష్కారం చూపాలని అనిపించింది. చీకటిని తిట్టుకుంటూ కూర్చునే కన్నా చిరుదీపం అయినా వెలిగించడం మంచిదని అంటారు. ముగిసిన కథలని విధి తిరిగి రాయకపోయినా మనిషి ప్రయత్నంతో తిరిగి వ్రాయబూనాలని కవి వాక్యం.

నేను ఈ ధ్యేయంతోనే జీవితాన్ని సాగించి కొన్ని మెట్లు యెక్కాను. ఎక్కిన ప్రతిమెట్టూ నాకు విజయమే. శిథిలమయే లోగా యింకెన్నిమెట్లు యెక్కగలుగుతానో తెలియదు

ఈ ఉత్తరం సూర్యంగారికి చూపించవద్దు. నా గురించి అందమైన భ్రమలో ఉన్నారు. ఆ భ్రమలోనైనా ఆనాటి పద్మావతి పవిత్రంగా వుండాలి.

సూర్యుడిని దూరంనుంచి చూసి మురిసిపోయే వరకేగాని దగ్గరకు చేరే భాగ్యం లేనిది పద్మం. నేనూ అంతే. పైగా ఈ పద్మం ఒక పంకజం.

మా అమ్మ తను బ్రతికున్నంతకాలం వెల్లడి చెయ్యవద్దన్న విషయం ఇప్పుడు చెప్పాలని అనిపిస్తోంది.


డాక్టర్ విశ్వనాథరావుగారు నా తండ్రి.

ఈ ఉత్తరంలో నేను నా అడ్రసు వ్రాయటంలేదు. విశ్వనాథరావుగారుకూడా నీకు నా అడ్రసు చెప్పి ఉండరు. మేము అడ్రసులేని మనుషులం.

ఇట్లు
అమూల్యం పళ్య.
—పద్మావతి

ఉత్తరం మా సూర్యారావు అన్నయ్యకి చూపించకుండా ఉండలేకపోయాను. ●

# బాణాకర్రలు



బారెడు కర్రా
మూరెడు గోసీ
చిరిగిన గుడ్డా
తలపాగేసీ

దోకెడు గెంజీ
దాకడు అంబలి
దొరికితే సాలని
కోరిక జేసీ
బీడు భూమినీ
పోడు భూమినీ
పోటులు వేసీ
బీటలు జేసీ
బలాన్ని పెట్టీ
నాగలి పట్టీ
కారిన చెమట
సారం జేసీ
సాలు సాలునా
నాటిన నారు
ఊపిరి పోసి
పుడిసిన మొక్కా
పూసిన పువ్వూ
కాసిన గింజా
రాసులు పోసిన
రైతుల చేతులు
దూరం – దూరం
ఎంతో – దూరం

గుడ్డకు దూరం
గెంజికి దూరం
బతుక్కి దూరం
మెతుక్కి దూరం.
దూరం జూసీ
ఘోరం జూసీ
బాణాక్రరలు
బాకులు తీసి
తూరుపు దిక్కున
పడమట దిక్కున
తూరణాలు —
పూరించెను చూడు.

—వంగపండు ప్రసాదరావు